epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దిన పత్రిక



డీసీసీ కమిటీ కోసం దరఖాస్తుల స్వీకరణ

2

సంపుటి : 01 | సంచిక : 38 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 04 జనవరి 2026 | పేజీలు : 4



# విద్యారంగంలో బాలికలు ముందంజ

- ప్రతి విద్యార్థి పఠన నైపుణ్యాలు సాధించాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :**

దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్... సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు. సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లలో ఎక్కువ మంది బాలకలే ఉన్నారని వారి ఉన్నత మైన భవిష్యత్ కి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో జనగామ రీడ్స్ అనే కార్యక్రమాన్ని 100 రోజుల ప్రోగ్రాం గా నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. దీని ద్వారా ప్రతీ పాఠశాలలో పది నిమిషాలు ప్రత్యేకముగా విద్యార్థుల పఠన నైపుణ్యం పెరిగేలా ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. పఠన నైపుణ్యాలు పెంపొందెల క్విజ్ ప్రోగ్రామ్స్ తదితర కార్యక్రమలను నిర్వహించాలన్నారు. ఫిబ్రవరి 26 న జరిగే ఫౌండే షన్ లర్నింగ్ సర్వే లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచేందుకు ఇంగ్లీష్, గణితం పైన ప్రశ్నల నిధిని రూపొందించి ప్రతి పాఠశాలకు పంపించాలని, విద్యార్థులచే సాధన చేపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎస్ లింగాల ఘనపూర్ విద్యార్థుల కథాశంకలన పుస్తకాన్ని, FLS question బ్యాంకులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకి ధ్రువపత్రాలు, మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డీసీఈబీ సెక్రెటరీ చంద్రభాను, ఏఎంవో శ్రీనివాస్, డీసీడీవో గౌసియా బేగం, సీఎంవో నాగరాజు, డీఎస్వో ఉపేందర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పొగమంచులో ప్రయాణాలు వద్దు

- సీపీ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ, మన చౌరాస్తా :** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్ధ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచింస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్ధ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయెా లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.



# సీఎంఆర్ సేకరణ కేంద్రం ప్రారంభం

**జనగామ, మన చౌరాస్తా :** 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ (Custom Milled Rice) సేకరణ ప్రక్రియను స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ గోదాంలో శనివారం అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నాణ్యమైన బియ్యాన్ని (CMR) సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు అప్పగించాలని మిల్లర్ల ను ఆదేశించారు. ఘన్‌పూర్ స్టేషన్ ఆర్డీవో వెంకన్న, తహశీల్దార్, డీటీలు, ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్, ఏఎంసీ చైర్మన్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం

**జనగామ, మన చౌరాస్తా :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు హెల్త్ చెకప్, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ మల్లికార్జున్, జిల్లా ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, ఏఎంవీఐలు మహేష్‌గౌడ్, శ్వేత, వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## బాల వికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సమావేశం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** వంగర గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీరు అందించే లక్ష్యంతో బాల వికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పీవీ నరసింహారావు విగ్రహం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల వికాస ఫెడరేషన్ అధ్యక్షులు కెడం లింగమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి అవసరం అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బాల వికాస సంస్థ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని, గ్రామ పంచాయతీ సహకారంతో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ వంగర గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ ఉల్లాల రమేష్, వార్డ్ సభ్యులు గజ్జల రమేష్, రఘునాయకుల మహేష్, శ్రీరామోజు మొండయ్య, మారం సతీష్‌తో పాటు స్థానికులు సుహాసిని, ఉల్లాల ఇందిరా, కొండ తిరుపతి, గిద్ద శ్రీనివాస్, వలి, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ కమిటీ కోసం దరఖాస్తుల స్వీకరణ



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి తెలిపారు. ఈ మేరకు ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాలతో ఆదివారం టీపీసీసీ అబ్జర్వర్స్ జనగామ డీసీసీ కమిటీకి సంబంధించిన అప్లికేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. పట్టణంలని ఎన్ఎంఆర్ స్వీకరణ కార్యక్రమం ఉంటుందని వివరించారు.



# డీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ను శనివారం కలక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, జిల్లా విద్యా శాఖాధికారి పింకేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. డి. షరీఫ్, ఇప్ప రాంరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం. యాదయ్య, బి. చొక్కయ్య, బి. శివరాం, టి. శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. కళావతి, ఎం. శ్రీనివాసా చారి, వివిధ మండలాల బాధ్యులు సివాస రెడ్డి, అప్సర్, ఆంజనేయులు, నాగేందర్, దిలీప్ రెడ్డి, నాగరాజు, సీనియర్ సభ్యులు జగ్గారెడ్డి, స్టీఫెన్, ధర్మయ్య, రాజనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం పరిశీలన

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ ఈవీఎం గోదాంను పరిశీలించారు. గోదాంలో భద్రపరిచిన ఈవీఎం యూనిట్లు, వీవీప్యాట్ లు, కంట్రోల్ యూనిట్లు, బాలట్ యూనిట్ల స్థితిగతులు, సీలింగ్ విధానం, రిజిస్టర్ల నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.







# మోడల్ మార్కెట్ పనుల పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్న మోడల్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ తుది పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పరిశీలించారు. మార్కెట్ భవన నిర్మాణ నాణ్యత, అంతర్గత వసతులు, షాపుల ఏర్పాటు, పారిశుధ్య సదుపాయాలు, తాగునీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సదుపాయాలు, వ్యర్థాల నిర్వహణతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా వినియోగించేలా చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు.

## పూలేకు ఘన నివాళులు



**జడ్చర్ల, మన చౌరాస్తా :** జడ్చర్ల పట్టణ కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ మాజి కోడుగల్ యాదయ్య, నేషనల్ ధోబి రిజర్వేషన్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ హాజరై పూలే దంపతుల విగ్రహాలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డి.కృష్ణయ్య కరాటే శ్రీనివాస్, దగ్గుల బాలరాజ్, జాంగిర్, భాష రంగయ్య, కొంగలి మోహన్, రాజ్ శేఖర్ యాదవ్, గొడుగు నరసింహ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్యకు పునాది సావిత్రిబాయి పూలే



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** స్త్రీ విద్యకు బాటలు వేసి, అణగారిన వర్గాలకు అక్షరాల వెలుగును పంచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ముల్కనూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్, ముల్కనూర్ మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు, జేఏసీ భీమదేవరపల్లి మండల చైర్మన్ డ్యాంగల సారయ్య, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి హాజరై సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్మరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా చరిత్రలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన ఆమె, తన భర్త మహాత్మ జ్యోతీరావ్ పూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించడం ద్వారా విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని తెలిపారు. కార్యక్రమంలో ముల్కనూర్ ఉప సర్పంచ్ కాశగోని మమత బాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఆదరి రవీందర్, డా. ఎద్దులాపురం తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, అంబేద్కర్ సంఘ నాయకులు వెల్తురు ప్రేమ్ కుమార్, అలాగే మాడుగుల అశోక్, నరేందర్, శ్రీనివాస్, గోపి, తిరుపతి, యాదగిరి, మాడుగుల చంటి, బొల్లంపల్లి సుకుమార్, దొంతరబోయిన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## దూళ్మిట్ట ఉన్నత పాఠశాలలో...

**దూళ్మిట్ట, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దూళ్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు సులోచన, సమతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, రాములు , నరేష్, రంజిత్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### మర్మాముల గ్రామంలో...

మండలంలోని మర్మాములలో సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అక్షరజ్ఞానం లేని మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇప్ప నిష్ కాంత్ రెడ్డి, వార్డు మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.





## ఐనాపూర్‌లో పూలే జయంతి వేడుకలు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక సారధి కవి పిన్నింటి రత్నం హాజరై మాట్లాడుతూ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని అయిన పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి కులమత బేధాలకతీతంగా వ్యవహరించిందని అన్నారు. కుల వివక్ష, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్త్రీ అని అన్నారు. ఆమె చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, ఎండి సయ్యద్, జి. సుజాత, నరసింహులు, వెంకటేష్, బాలరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### గురువన్నపేట పాఠశాలలో...

భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని గురువన్నపేట పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమలో సర్పంచ్ జహంగీర్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.






## ఘనంగా సావిత్రి బాయి జయంతి

**నర్మెట, మన చౌరాస్తా :** నర్మెట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్ర బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతర నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పందుగ జ్యోతి రమేష్, ఉప సర్పంచ్ మూల కిరణ్ గౌడ్ మాట్లాడారు. అనంతరం నూతన సర్పంచ్ పందుగ జ్యోతి రమేష్, ఉపసర్పంచ్ మూల కిరణ్ గౌడ్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు తుమ్మ ఆరోగ్యమ్మ, పి విద్యావతి అంగన్వాడి టీచర్లు సంధ్య, మమత, మహిళా పొదుపు సంఘాల సీఏ పిన్నింటి కవిత,ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మల్లన్నను దర్శించుకున్న అడిషనల్ కమిషనర్

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ (ADC) శ్రీనివాసరావు శ్రీమల్లికార్జున స్వామివారి దేవాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జనవరి 18 నుండి మొదలయ్యే జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈవో వెంకటేశ్‌కు సూచనలు చేశారు . అనంతరం దేవాలయంలో ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, అకౌంటెంట్ శంకర్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## నూతన సర్పంచులతో సమావేశం

**దూళ్మిట, మన చౌరాస్తా :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీర రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, మండల స్థాయి అధికారులకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచు లను, ఉప సర్పంచులను సన్మానించారు. గ్రామ ప్రథమ పౌరుడిగా సర్పంచ్ తమ యొక్క విధులను బాధ్యతలను నిర్వహించాలని వారికి సూచించారు. సమావేశంలో ఎంఈవో మీనాంజనేయులు, రెవెన్యూ డీటీ ఫహీమోద్దీన్, పీఆర్ ఏఈ గౌస్ మైనొద్దీన్ ఖాద్రి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రవళిక, ఏపీవో మంజులత , హౌసింగ్ ఏఈ చిన్ను సహాని, ఎంపీవో జాదవ్ మాధవ్, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీలో ద్వంద విధానం

- **కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతల తీవ్ర విమర్శలు**



**కోహెడ,మన చౌరాస్తా** : ఇందిరమ్మ చీరల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద విధానాన్ని అవలంబిస్తోందని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ తాజమాజి కోహెడ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం-స్వరూప తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నికలు పూర్తయ్యాక మరో మాట అన్నట్లుగా ప్రభుత్వ వైఖరి మారిందని వారు ఆరోపించారు. చీరల పంపిణీ మహిళలందరికీ జరగాల్సినప్పటికీ, ప్రస్తుతం కొద్దిమంది మాత్రమే ఎంపిక చేయబడుతున్నారని, అందులోనూ స్వయం సహాయక సంఘాల (గ్రూప్) మహిళలకే పరిమితమవుతున్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. చీరల పంపిణీలో సరైన మార్గదర్శకాలు, పారదర్శకత లేకపోవడంతో మహిళలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ విధానాలు ప్రజలకు మేలు చేయడంలో విఫలమవుతున్నాయని, క్షణికావేశంతో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి తప్పు చేశామనే భావన ప్రజల్లో పెరుగుతోందని బీజేపీ నేతలు తెలిపారు. ఓటు వేయడానికి ముందు ప్రజల మధ్య ఉండి పనిచేసిన వారు ఎవరు, ప్రజా సమస్యలను పట్టించుకోని వారు ఎవరో గుర్తించకుండా ఆగమాగం ఓటు వేయడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు వ్యాఖ్యానించారు.ప్రజలు ఈ నగ్న సత్యాన్ని గ్రహించినప్పుడే పారదర్శకమైన పాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరలను ప్రతి మహిళకు సమానంగా అందజేయకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద విధానాన్ని రానున్న ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ఎండగడతామని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ తాజమాజి కోహెడ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం-స్వరూప హెచ్చరించారు.



# గట్ల నర్సింగాపూర్‌లో ముగ్గుల పోటీలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా** : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గట్లనర్సింగాపూర్ గ్రామంలో శనివారం శివాలయం ముందు ఉన్న స్థలంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామానికి చెందిన 25 మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలకు గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్, గ్రామ కార్యదర్శి గుడికంధుల మధు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీల అనంతరం ఈ నెల 6వ తేదీన మండల స్థాయిలో జరిగే ముగ్గుల పోటీలకు ఐదుగురిని ఎంపిక చేశారు. మండల స్థాయి పోటీలకు ఎంపికైన వారు కుక్కమూడి ఐశ్వర్య, సట్ల మౌనిక, వోడ్నాల శ్రీవిద్య, కోతి సుస్మిత, బొల్లంపల్లి ప్రణిత. ఎంపికైన వారికి సర్పంచ్ అజయ్‌కుమార్ చీరలను బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు, వీఓ సంఘాల సీఏలు పాల్గొన్నారు.




# గురుకులానికి ఫర్నీచర్ అందజేత

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా** : మాజీ ప్రధాని దివంగత పి.వి. నరసింహారావు స్వస్థలమైన వంగర గ్రామంలోని డా. పి.వి. రంగారావు బాలికల గురుకుల పాఠశాల/కళాశాల సైన్స్ ల్యాబ్‌లకు పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి.వి. ప్రభాకర్ రావు రూ.70 వేల విలువైన ఫర్నీచర్‌ను అందజేశారు. గత డిసెంబర్ 2న వ్యక్తిగత పనుల నిమిత్తం వంగర గ్రామానికి వచ్చిన పి.వి. ప్రభాకర్ రావు, తన సోదరి ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, సోదరుల కుమారులు పి.వి. శరత్, పి.వి. మదన్ మోహన్‌లతో కలిసి గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుల్తానా, ఉపాధ్యాయిని భార్గవి ప్రభుత్వం ద్వారా ల్యాబ్ పరికరాలు అందినప్పటికీ ఫర్నీచర్ లేమితో వాటి వినియోగం సాధ్యం కావడం లేదని ప్రభాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన ఫర్నీచర్ అందజేస్తానని హామీ ఇచ్చి రూ.70 వేల విలువైన ఫర్నీచర్‌ను అందజేశారు. పాఠశాలకు ఫర్నీచర్ అందించిన పి.వి. ప్రభాకర్ రావుకు వంగర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ప్రస్తుత సర్పంచ్ గజ్జల సృజన రమేష్, ఉపసర్పంచ్ ఉల్లాల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, సతీష్, అశోక్, తిరుపతి రెడ్డి, లక్ష్మీకాంతరావు, చంద్రారెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



# క్రికెట్ పోటీలు ప్రారంభం

**మద్దూరు, మన చౌరాస్తా** : మద్దూరు కేంద్రంలో మద్దూరు గ్రామ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలకు మాజీ ఎంపీపీ బద్దిపడిగే కృష్ణారెడ్డి, మద్దూరు ఎస్ఐ మహమ్మద్ ఆసిఫ్ రిబ్బన్ కాట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసికంగా ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. మాజీ ఎంపీపీ బద్దిపడిగే కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈ క్రికెట్ పోటీలకు తనవంతు సహాయంగా రూ.50 వేలు ఇస్తానని పేర్కొన్నారు. మొదటి బహుమతికి షీల్డ్ తో పాటు రూ.30 వేలు, ద్వితీయ బహుమతికి రూ.20 వేలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మద్దూరు సర్పంచ్ దామెర మల్లేశం, అలాగే మాజీ ఎంపీటీసీ సభ్యులు బూరుగు నరసింహులు గౌడ్, మండల సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజీ రెడ్డి, బూరుగు సాయిలు, ఫయాజ్, అబ్బుషారిఫ్, సతీష్, పవన్, మహేష్, కార్తీక్, రవీందర్, సాయి కిరణ్, ఫరన్, వార్డ్ మెంబెర్స్ సురేష్, ఆల్ద శ్రీకాంత్, క్రికెట్ అసొసియేషన్ సభ్యులు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**మద్దూరు, మన చౌరాస్తా** : మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన గర్నపల్లి లింగయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నర్సాయపల్లి సర్పంచ్, మద్దూరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు శనిగరం సత్యనారాయణ మృతి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల కోసంరూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ దొప్ప కిషన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంతెన బాల్ రెడ్డి, శనిగరం కనుకయ్య, యాదగిరి, బాల్ రాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సైదాపూర్, మన చౌరాస్తా** : వెన్నంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఇటీవల నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల స్వాతి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సారాబుడ్ల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి పరకాల రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మారుపాక తిరుపతి, వెన్నంపల్లి 6వ వార్డు సభ్యులు సారాబుడ్ల లింగారెడ్డి పాల్గొన్నారు.



Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**